# వెచ్చదనం తెచ్చిన మచ్చ

"ఉష్హాని హోమాగ్ని వూదమంటారునాన్నారు ! మనకెక్కడ తీరిక ! విరహంతో జ్వరతాపంతో వుస్సురనగలం కాని! ప్రొద్దున్నేలేచి సంధ్యా వందనం చెయ్యమంటుంది అమ్మ ! అంత పొద్దున్నే నిద్దరెలా లేస్తాను.... బాగా ప్రొద్దు పోయేదాకా వెలివాడల్లో విటవాదాలు తీర్చివచ్చి పడుకుంటానా వెర్రివాళ్ళు వేదాంత చర్చలకు రమ్మంటారు ! తీర్ధంపుచ్చుకోరా అంటుంది అమ్మ ! వారవనితా జనతా మానస సూనసాయకుడిన్ని అధరామృతంలోని ఆనందం....హాయి తీర్థంలో ఎక్కడుంది. శంఖు చక్రాంకితాలో—మరేవో వేసుకో మంటారు నాన్న.... వలయాలి గోరుగిచ్చులతో (నఖక్షతాలు !) పవిత్రం అయిన శరీరానికి ఈ వైష్ణవ చిహ్నాలెందుకో— వెర్రివాళ్ళు—వెర్రి చేష్టలు—

మా తాత ముత్తాబు ఎంతో కూడపెట్టారు. దాన్నిమనం జల్సాగా ఖర్చు చేస్తున్నాం ! అయినా నాకు పంటదిగులు ఇంటి దిగులు ఎందుకు ? మా నాన్న గారున్నారు అన్నీచూస్తారు. మనకేం గొడవ ! మనమంటే అందరికీ గౌరవం! మంచివాడని మంచినడత గలవాడని త్యాగశీలుడనీ—అంతేనా - మనం నోరెత్తి మాటాడ్తూవుంటే అంతా చెవులు రిక్కపొడుచుకుని వింటారు. అదంతా మానాన్న సభాపతిగారి చలవేలెండి !

మాకళింగ సీమలో పిఠాపురం సీమాభరణం. అది ఘనతకూ మాన్యతకూ వన్నె తెచ్చింది ! పులు కడిగిన ముత్యంలా తెల్లని అంగీ ధోవతి పై పంచె సింగారించి నేను రాచబాటలో నడుస్తూ వుంటే సఖులు పరిహాసకులు ఎప్పుడూ వెంటే వుంటారు.

మా అమ్మా నాన్నా ఎప్పుడో చిన్నప్పుడే నా పెళ్ళి జరిపించారు. అయినా నాకు మా ఆవిడ ముఖం చవితి చందురుడే ! విదియ నాటి చంద్రుడిలా వేశ్యాలలామ ఉండగా ఆవిడెందుకు మరి ! అయినా ఈవెల యాళ్ళున్నారే—అమ్మ బాబోయ్ వాళ్ళెంత అందగత్తెలో వాళ్ళ తల్లులు (వేశ్యమాతలు) అంత జగ

జంతలు ! దిన వెచ్చమని నా ఒంటి మీదున్న సొమ్ములు తీసేసుకున్నారు. మా అమ్మ ఆభరణాలు లాగించారు. మా నాన్నగారు కుదువ పెట్టుకున్న పత్రాలు తీసికెళ్ళి ఎంతకో కొంతకు అమ్మి తెమ్మన్నారు. అంతే నా ! మిండవడ్డికి అప్పు చేయించారు

ఆలా మనం ఓ వెలుగు వెలిగాం !

వెలుగు తగ్గి - కూటికి గుడ్డకు వీళ్ళనూ వేఫ్ఫనూ అడుగుతూ వుంటే పూలమ్మిన చోట కట్టెలమ్ము తున్నాడ్రా అని కల కల నవ్వారు.

నవ్వి పోదురు గాక నాకేటి సిగ్గు !

ఎక్కడ ఖాళి అయినా ఇల్లు ఖాళి కాదుగా ! ఎంత పొమ్మన్నా ఇల్లూ ఇల్లాలు పొమ్మనరుగా ! అందుకే కొంపకు చుక్క తెగిపడిన రీతిన చేరేసరికి అక్కడికి అప్పటికే మా అక్క వొచ్చింది. మా అక్కకు నేనంటే ఎంత ప్రేమ! సీమంతపు పెండ్లి కొడుకువు కమ్మని హేతు గర్భితంగా ఆశీర్వదించింది. ఆమె కను సైగతో మా ఆవిడ "నా శ్రీపాద ద్వయము కడిగి" ఆహ్వానించింది. ఆ మీదట నేను మా బావగారు మానాన్న అందరం కలిసి భుజించాం.

ఆ మీదట మా అక్కగారు 'పద్మ కర్ణిక కొలువున్న పద్మవోలే' కూర్చుండి బిడ్డకు చను గడుపుతూ నన్ను రమ్మని నా సిగ విడదీసి దువ్వుతూ, నన్నూ దువ్వుతూ అంది.

"వేద పాఠానికి భంగం అపుతుందని మాపూరు రాలేదా? నిన్ను చూడాలని "చక్షూ రాజీవ యుగం" వాచిపోయింది. మీ బావ కూడా చంద్రు పొడుపునకు చకోరుంలా వేచివున్నాడు – అయినా సాలగ్రామ ఖనిన్ జనించునె కదా జాత్యల్ప పాషాణముల్ అన్నట్లు నువ్వు చేసేవేం బావోలేవు రా బాబూ !" అంది.

అలా అలా ముక్క చీవాట్లు పెట్టింది.

వీరావేశము దాల్చి సర్వధనమున్ వెచ్చింతు కాకేమి? ము
క్కారుంబండు నఖండ సేతు వ్రతముల్ కాశ్మీర ఖండంపుకే
దారంబుల్ తెగ నమ్మ చనునే నిర్ధారుఃడవే? వెన్ననె
వార్పున్ లేరె సహోదరాదులు కులధ్వ సంబు నీ కర్మమే! -

అంది అంతటితో ఆగకుండ. కావాలంటే - కామ వికార మాత్మనవ గాఢత దాల్చిన ఏని - విప్ర కన్యామణులన్ సహస్ర మయినన్ వరించరాదే!" అంది వర్రిది శృంగారానికి ఇల్లాలా చెల్లుతుంది! అదంతా వేశ్యలకే చెల్లు!

అయినా ఆక్కగారి ముందు నోరెత్త లేక మళ్ళీ మామూలుగా రాజాలయానికి రాక పోకలు చేస్తూ - కుల వధూరత్నాన్నిన్ని గుస్తరిస్తూ - మానాన్న ఉద్గమనీయం నేనే ఉదుకుతూ అంగడికి వెళ్ళి గ్రామ కార్యం తీరుస్తూ గడిపాను. ఆదంతా జనం నిజం అనుకున్నారు.

ఓ రాత్రి ఇంట్లో వున్నదంతా పూడ్చి-పడు పడుకకు కూడా చెప్పక గాఢతర తమోయంలో ఇల్లు విడిచాను. నే వెళ్ళాక - వరెంత ఏడ్చారో నాకెందుకు అయితే ఇంత కష్టపడి దోచిన దాన్ని దారి దోపిడీ గాళ్ళు దోచుకుని నన్ను చావగొట్టి వెళ్ళారు.

అప్పుడు ఓ కాపు కొడుకు నన్ను చూసి ఇంటికి తెచ్చి చికిత్స చేయించి తన ఇంట్లో నే ఉంచుకున్నాడు. ఇంట్లో అడ్డం లేకుండా తిరగనిచ్చాడు.

వాడి భార్య వుండే అది! అదెంత అందగత్తో! నేనంటే ఎంత ప్రాణమో అందుకే తేరకు తేర దక్కె నిటులీ బంగారు కుండని చంకలు కొడ్తూ- ఓ రాత్రి దాని మగడు నిద్ర పోతున్న వేళ ఇంట్లోంచి నాతో వచ్చింది – కాపు కోడలు తన కంచంత కాపురాన్ని పాలవంటి కులాన్ని పాడు చేసింది.

నాతో కొన్నాళ్ళు సంసారం చేసింది. ఆ మీద పరలోకం ప్రాప్తించింది.

వ్యాపారంబున - ఒంకు వద రూపా జీవ రాజాననన్ తాపింభచ్ఛద గుచ్ఛ సచ్ఛవి మదాంధన్ - బంభర శ్రోణి, వీణా పాణిందపు వాణి నొక్క ప్లవ కన్యన్ కూడి క్రీడింపగా —

ఆ కళత్రం వల్ల పుత్ర లాభం కలిగింది. సంసారం ఈదడానికి ఓ రోజు నేను ఇల్లు విడిచి వెళ్ళినపుడు "అగ్ని ప్రమాదా"నికి లోనై నా భార్య, పిల్లలు, ఇల్లు అన్నీ భస్మమై పోయాయి.

అప్పుడు నా బాధ ఏం చెప్పమంటారు. మీరే చెప్పండి?

ఎల్లరు ఎల్ల చోధనము లిచ్చి మృగాక్షుల కొంద్రు కాని యో
పల్లవ పాణీ! ఏ పరమ పావన వంశము ఇచ్చి కొంటి నీ

నల్లని రూపు నిక్కమని నమ్మి ! ధ్రువంబదికాక నేడు వి
ద్యుల్లతి కాధికాభినయ ధూర్వహమౌట ఎరుంగ నింతయున్.

కాదంటారా ? డబ్బిస్తారు - ఇల్లిస్తారు - పొలం - నగలు ఇస్తారు.
కానీ నేనో - నా పరమ పావన వంశం ఇచ్చాను.

ఎందుకని ? ? దీని నల్లని రూపు నిక్కమని నమ్మడంవల్ల? కానీ
అది ఈరోజు మెరుపు తీగలా మెరిసి విరిసి మాయమై పోయింది ! అదెంత బాధ
కాదు ? అంతేనా ? చూసే వాళ్ళంతా—

ఈ కడ జాతి నాతి కిహిహీ మహిదేవుడు చిక్కెనంచునన్
రాకకు పోకకున్ జన పరంపర కెంపగు చూడ్కి చూచి అం
బూకృత మాచరించుటకు బుద్ధి తలంక—కలంక ముక్తచం.
ద్రాకృతి బోల్చు నీ సుఖము నంద మృత స్థితి గాంచి మించుటన్-

అలా ఎంత వగస్తే నేం !పోయిన వాళ్ళు తిరిగి రారు కదా! ఆ బాధతో
వ్యధ గడిచి వూరూరా తిరుగుతూ విష్ణువు దశావతారాలెత్తినట్లు అన్ని బాధలు
పడ్డాను ఆ మీద పస్తులతో ప్రాణం విడిచాను.

అప్పుడు యమ దూతలు వచ్చారు. విష్ణుదూతలు వచ్చివాళ్ళ నుండి
నన్ను రక్షించారు.

స్వర్గానికి తిసికెళ్ళారు. ఇంతకూ నేనెవరంటారా? నిగను శర్మను -
నా కథ ఇంకా విపులంగా కావాలంటే పాండురంగ మాహాత్మ్యం అని తెనాలి
రామకృష్ణ కవి రాసిన పుస్తకంలో మూడో ఆశ్వాసంలో చూడండి !

—-o—